# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 02.02.2025

24 క్యారెట్లు 86,215.00 | కిలో వెండి 980,325.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:102

www.vishalabharati.com




## మధ్యతరగతికి ప్రయోజనం

: నిర్మలా సీతారామన్

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని తెలిపారు. బడ్జెట్‌లో ఆదాయపు పన్ను స్లాబ్‌లను పునర్నిర్మించడం ద్వారా ప్రభుత్వం ప్రజల చేతుల్లో గణనీయమైన మొత్తంలో డబ్బు ఉంచనుందని చెప్పారు. పన్ను రిబేట్‌ను సంవత్సరానికి రూ.12 లక్షలకు పెంచడం వల్ల అదనంగా 1 కోటి మందికి ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించనుందని తెలిపారు. "ఆదాయపు పన్ను రేట్ల సవరణ ద్వారా ప్రభుత్వం ప్రజల చేతుల్లో గణనీయమైన మొత్తంలో డబ్బును ఉంచింది" అని నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం ప్రజల డిమాండ్‌పై ప్రతిస్పందించిందని తెలిపారు. మధ్యతరగతికి ప్రయోజనం చేకూర్చేందుకు పన్ను రేట్లను తగ్గించామని చెప్పారు.

# మిడిల్ క్లాస్ బడ్జెట్

## ఉద్యోగులకు నిర్మలమ్మ వరాలు

- రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్
- కోటి మందికి పన్ను ఊరట
- వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు
- ఎంఎస్ఎంఈలకు అధిక ప్రాధాన్యం
- స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల రుణాలు
- కిసాన్ క్రెడిట్ కార్డు రుణాల పెంపు
- ప్రభుత్వ హైస్కూళ్లలో బ్రాడ్ బ్యాండ్ సేవలు
- క్యాన్సర్ మందుల ధరలు తగ్గింపు
- ఈ ఏడాది దేశవ్యాప్తంగా 200 క్యాన్సర్ సెంటర్లు
- బీహార్‌కు భారీగా కేటాయింపులు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివద్ధే లక్ష్యంగా కేంద్రం 202526 బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశ పెట్టింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఇది 8వ సారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. దాదాపు 1.15 గంటల పాటు బడ్జెట్ ప్రసంగం చదివి వినిపించారు. 'ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి చర్యలు పది విస్తృత రంగాల్లో ఉన్నాయి. పేదలు, యువత, అన్నదాత, మహిళలపై దృష్టిపెట్టినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 'వ్యవసాయ అభివృద్ధి, దిగుబడి పెంపు, గ్రామాల్లో నిర్మాణాత్మక అభివృద్ధి, సమగ్రాభివృద్ధి పథంలోకి అందరినీ కలుపుకుని వెళ్లడం, మేకిన్ ఇండియాలో భాగంగా ఉత్పత్తి పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు, ఉద్యోగాలు కల్పించే అభివృద్ధి, ప్రజా ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులు, ఇంధన సరఫరా పరిరక్షణ, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలు పెంచి పోషించడం ఇందులో భాగం. ఈ అభివృద్ధి యాత్రలో వ్యవసాయం,

..మిగతా 2 లో



## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

- గచ్చిబౌలి ప్రిజం పబ్ లో గన్ ఫైరింగ్
- కానిస్టేబుల్ కు గాయాలు
- పోలీసుల అదుపులో మోస్ట్ వాంటెడ్ దొంగ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ గచ్చిబౌలిలో కాల్పుల కలకలం రేగింది. పోలీసులపై దొంగ కాల్పులు జరిపాడు. ప్రిజం పబ్ లో తనను పట్టుకోవడానికి వచ్చిన పోలీసులపై దొంగ కాల్పులు జరిపాడు. కాల్పుల్లో మాదాపూర్ సీసీఎస్ కానిస్టేబుల్

..మిగతా 2 లో




## భారీ ఎన్‌కౌంటర్

### 8 మంది మావోయిస్టులు మృతి

- వరుసగా ఎదురుదెబ్బలు
- 2025లో మొత్తం 48 మంది కాల్చివేత

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వరుస ఎన్ కౌంటర్‌లతో మావోయిస్ట్ లకు భారీగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా, శనివారం ఉదయం 8.30 గంటల సమయంలో చత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో భద్రతాబలగాలతో జరిగిన

..మిగతా 2 లో

## తెలంగాణకు గుండు సున్నా..

### కేంద్ర బడ్జెట్‌లో నిర్మల మొండిచెయ్యి

- రాష్ట్రం నుంచి 1.50 లక్షల కోట్ల ప్రతిపాదనలు
- ఒక్క రూపాయి కూడా ఇవ్వని కేంద్రం
- మెట్రో సెకండ్ ఫేజ్ ప్రస్తావనే లేదు
- హైదరాబాద్ ఏఐ సిటీకి నో ఫండ్స్
- పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యే దక్కింది. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో ఒక్క రూపాయి కేటాయించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రూ. 1.65 లక్షల కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా విదిల్చకపోవడం గమనార్హం. మూడు ఏఐ సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అందులో హైదరాబాద్ పేరు లేకపోవడం నిరాశకు గురి చేసింది. నిర్మలా సీతారామన్ స్పీచ్‌లో బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాద్ - నాగ్ పూర్ కారిడార్, మెగా లెదర్ పార్కు

..మిగతా 4 లో



## పెరుగుతున్న ఇండ్ల ధరలు

దేశంలో తాజా ధరలపై రియల్ ఎస్టేట్ నివేదిక

హాట్ కేకుల్లా మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్

3 లో



## నేడు కులగణన రిపోర్టు

- కేబినెట్ సబ్‌కమిటీకి అందించనున్న కమిషన్
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ తో భేటీ
- ఫిబ్రవరి 5న అసెంబ్లీ సమావేశం
- అనంతరం బీసీ రిజర్వేషన్ల ఖరారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కుల గణన సర్వే ఇప్పటికే పూర్తి అయిన విషయం తెలిసిందే. ప్లానింగ్ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేసి నివేదికను సిద్ధం చేసింది. ఈ తుది రిపోర్టును ఫిబ్రవరి 2వ తేదీన కేబినెట్ సబ్

..మిగతా 2 లో

## తెలంగాణ కాంగ్రెస్‌లో అలజడి..

- 10 మంది ఎమ్మెల్యేల రహస్య సమావేశం
- ముగ్గురు మంత్రుల తీరుపై అసంతృప్తి
- మంత్రులతో సీఎం రేవంత్ భేటీ.. తాజా పరిణామాలపై చర్చలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త అలజడి మొదలైంది. 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ సమీపంలోని ఓ ఎమ్మెల్యేకు చెందిన ఫాంహౌస్‌లో వీరు భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. ఇద్దరు కేబినెట్




..మిగతా 4 లో



# ఒకే రోజు 118 మంది ఏఈఈలకు డీఈఈలుగా ప్రమోషన్

- ఆర్అండ్‌బీలో సంతోషంలో ఏఈఈలు
- ఆరేళ్ల నిరీక్షణకు తెరదెంచిన మంత్రి కోమటిరెడ్డి
- మంత్రి కృషితోనే మాకు ప్రమోషన్లు వచ్చాయన్న ఏఈఈలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఆర్ & బీ శాఖలో ఏఈఈల ఆరేళ్ల నిరీక్షణకు తెరదించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఒకే రోజు 118 మంది ఏఈఈ లకు డీఈఈ లుగా పదోన్నత లభించింది. దీంతో ఆర్ & బీ లో ఏఈఈ లు సంతోషంలో మునిగిపోయారు. డీపీసీ ప్యానల్ నిబంధనల మేరకు 118 మందికి పదోన్నతులు కల్పించింది ప్రభుత్వం. ఏఈఈల ప్రమోషన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సాఫీగా ప్రమోషన్లు ఇచ్చేలా స్వయంగా ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. గత ప్రభుత్వంలో చెప్పులరిగేలా తిరిగినప్పటికి మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదనలో ఏఈఈ లు ఉండగా.. కలిసిన ప్రతీసారి మా సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సావధానంగా విన్నరని ఏఈఈ లు తెలిపారు. ప్రత్యేకంగా ఫైలు తెప్పించుకొని పరిశీలించి ఏఈఈ లకు మంత్రి కోమటిరెడ్డి న్యాయం చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా సర్వీసు రూల్స్ అమలు అయ్యేలా కృషి చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కళ్లు కాయలు కాసేలా ప్రమోషన్ల కోసం చూసామని.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషితోనే మాకు ప్రమోషన్లు దక్కాయని సంబురంలో ఏఈఈలు ఉన్నారు. ప్రభుత్వం అంటే పనిచేసుకునేది మాత్రమే కాదు, ఉద్యోగుల శ్రమకు విలువనిచ్చేదికూడా అనే మాటను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతల్లో చూపించాడన్న ఏఈఈలు వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రుణపడి ఉంటామని పదోన్నతి పొందిన ఏఈఈ లు అన్నారు. త్వరలోనే డీఈఈ లుగా పదోన్నతి పొందినవారికి పోస్టింగులు ఇవ్వనుంది ప్రభుత్వం. ఆర్ & బీ లో అమలు చేస్తున్న సర్వీసు రూల్స్ అమలు ఆదర్శమన్నారు ఉద్యోగ సంఘాల నేతలు. డిపార్ట్ మెంట్ చరిత్రలో సంచలన ప్రమోషన్లన్న ఆర్ & బీ ఉద్యోగులు తెలిపారు.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

**తరువాయి భాగం:** వెంకట్ రెడ్డి, ఓ బౌన్సర్‌కు గాయాలయ్యాయి. దుండగుడిని పోలీసులు అదుపులోకి తీసున్నారు. దొంగ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ గా గుర్తించారు. గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ది చిత్తూరు జిల్లా వడ్డిపల్లి గ్రామంగా తెలుస్తోంది. బత్తుల ప్రభాకర్ రెండు తెలుగు రాష్ట్రాల్లో 100కి పైగా చోరీ కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ప్రభాకర్ గచ్చిబౌలి ప్రిజం పబ్ లో ఉన్నట్లు సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, బౌన్సర్ కు గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. 2022లో విశాఖ పోలీసుల కస్టడీ నుంచి ప్రభాకర్ తప్పించుకున్నాడు.

# మౌలిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి

- పెండింగ్ రహదారులపై ప్రత్యేక దృష్టి
- రోడ్లు బాగోలేకుంటే ప్రజలు ఇబ్బంది పడతారు
- ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
- టిమ్స్, నిమ్స్ నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
- ఉన్నతాధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హితవు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మౌలిక వసతులు బావుంటేనే రాష్ట్ర అభివృద్ధి బాట పడుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అటవీ అనుమతులు లేక పెండింగ్ లో ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతనంగా నియమితులైన ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ రహదారుల పనుల్లో వేగం పెంచి ప్రగతి చూపిస్తేనే మరిన్ని నిధులు ప్రభుత్వం నుండి సాధించవచ్చని అధికారులకు తేల్చిచెప్పారు. రహదారులు, భవనాల శాఖకు ప్రజలతో ప్రత్యేక్ష సంబంధం ఉంటుందని రోడ్లు బాగ లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని, అందుకే మీరంత కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. ఐదుగురు సీఈలకు ఆర్ అండ్‌బీ శాఖలోని వివిధ విభాగాలకు బాధ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ నెంబర్ 40 ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వీరిలో ఎస్. తిరుమల అడ్మినిస్ట్రేషన్, టీ జయభారతి సీఈ గా, టీ. రాజేశ్వర్ రెడ్డి రైల్వే సేఫ్టీ వర్క్స్, సిఆర్ఐఎఫ్, జి. చిన్న పుల్లదాసు కి మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్, డి. శ్యామ్ కుమార్, రూరల్ రోడ్స్, ఎస్సీ ఎస్డీఎఫ్, ఎస్టీ ఎస్డీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్ అండ్ బీ శాఖలో ఐదుగురు సీఈ లకు వారి విభాగాలను కేటాయిస్తూ జీ.ఓ. విడుదలైన నేపథ్యంలో ఐదుగురు చీఫ్ ఇంజనీర్ల (సీఈ)తో మంత్రి కోమటి రెడ్డి తన నివాసంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్‌బీ శాఖలోని ప్రతీ విభాగం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని మీరంతా కష్టపడి పనిచేసి ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన సీఈ లకు దిశానిర్ధేశం చేశారు. ప్రత్యేకించి హైదరాబాద్ లోని మూడు టిమ్స్, నిమ్స్, వరంగల్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బిల్డింగ్స్ సీఈ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అలాగే ముఖ్యంగా ఆదివాసీ గిరిజనుల జీవితాలు బాగుపడాలంటే తీవ్రవాద ప్రభావితప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం వేగం పుంజుకోవాల్సి ఉందని, ఇందుకు చర్యలు తీసుకోవాలని సీఈ టీ జయభారతి కి తెలిపారు. రూరల్ రోడ్స్, ఎస్సీ ఎస్డీఎఫ్, ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించే రోడ్లు గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాయని ఈ రోడ్లు విషయంలో గత పదేండ్లు నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో వెంటనే సంబంధిత రోడ్లను గుర్తించడం, వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈ డి. శ్యామ్ కుమార్ ను మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా అడ్మిన్ సీఈ గా ఎస్. తిరుమల, మెంబర్ ఆఫ్ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ సీఈ జి. చిన్న పుల్లదాసు లు మరింత కష్టపడి పనిచేసి రోడ్లు భవనాల శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. అంతేకాకుండా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ సీఈ తమకు కేటాయించిన విభాగంలో సంపూర్ణంగా అధ్యయనం చేసి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

# మిడిల్ క్లాస్ బడ్జెట్

**తరువాయి భాగం:** ఎమ్ఎస్ఎమ్ఈ, పెట్టుబడులు, ఎగుమతులు మన శక్తివంతమైన ఇంజన్లు' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

**రూ.12 లక్షల వరకూ నో ట్యాక్స్**

మధ్య తరగతి వాళ్లకి బిగ్ రిలీఫ్ ఇచ్చేలా నిర్మలా సీతారామన్ ఓ సంచలన ప్రకటన చేశారు. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపునిస్తున్నట్టు వెల్లడించారు. 12 లక్షలకు మించిన ఆదాయం ఉన్న వారికి శ్లాబులవారీగా పన్ను విధించనుంది కేంద్రం. 20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25% పన్ను, 24 లక్షల ఆదాయం దాటిన వారికి 30% శాతం పన్ను విధించనున్నారు. 16 లక్షల నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20 శాతం పన్ను వసూలు చేయనున్నారు. ఇక ఏ శ్రేణి వారికైనా 4 లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఉండనుంది. ఈ ప్రకటనతో మిడిల్ క్లాస్ వాళ్లు ఊపిరి పీల్చుకున్నారు.

**కిసాన్ క్రెడిట్ కార్డు రుణాల పెంపు..**

ఇక దీంతో పాటు మొత్తంగా ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ స్కీమ్‌తో 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు. అంతే కాదు. కిసాన్ క్రెడిట్ రుణాలు పెంపు, MSME లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత, స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల వరకు రుణాలు వంటి కీలక నిర్ణయాలనూ వెల్లడించారు. 27 కీలక రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని, మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక తయారు చేస్తున్నామని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. విద్యారంగం విషయానికొస్తే..ప్రభుత్వ స్కూళ్లలో 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ , అన్ని ప్రభుత్వ హైస్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు లాంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

**75వేల కొత్త మెడికల్ సీట్లు..**

వైద్య రంగం విషయానికొస్తే.. గడిచిన 10 ఏళ్లలో కొత్తగా 1.01 లక్షల వైద్య సీట్లు పెంచినట్టు వెల్లడించిన ఆర్థిక మంత్రి.. రానున్న ఐదేళ్లలో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు కల్పిస్తామని చెప్పారు. 202526లోనే 200 క్యాన్సర్ సెంటర్ల ఏర్పాటు చేస్తామని కీలక ప్రకటన చేశారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు నిధులు అందిస్తామని చెప్పారు ఆర్థిక మంత్రి. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా 1.50 లక్షల కోట్లు రుణాలు అందించడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక... వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ లాంటి ప్రకటనలు చేశారు.

**2028 వరకూ జల్‌జీవన్ మిషన్..**

2028 వరకు జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగిస్తున్నట్టు బడ్జెట్ లో ప్రకటించారు నిర్మలా సీతారామన్. దీంతో పాటు ఉడాన్ స్కీమ్‌ని విస్తరిస్తున్నట్టు వెల్లడించారు. కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు అందిస్తామని చెప్పారు. ఇక ఎగుమతుల కోసం కొత్త విధానం..న్యూ ఎక్స్‌పోర్ట్ మిషన్‌ని ప్రకటించారు. బీమా రంగంలో FDI 100శాతానికి పెంచనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రాల మధ్య పోటీతత్వం పెంచేందుకు కొత్తగా ఇండెక్స్ ఆఫ్ స్టేట్స్ తీసుకొస్తామని చెప్పారు. మూలధన వ్యయం కోసం 10 వేల 148 లక్షల కోట్లు కేటాయించారు. 7 రకాల కస్టమ్స్ సుంకాలను తొలగిస్తున్నట్టు చెప్పారు. క్యాన్సర్‌తో పాటు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలూ తగ్గిస్తామని ప్రకటించారు.

**100 జిల్లాలో పీఎం ధన్‌ధాన్య కృషి యోజన..**

వ్యవసాయ రంగంపై ఈ సారి ఎక్కువగా ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ప్రయోగాత్మకంగా 100 జిల్లాల్లో పీఎం ధన్‌ధాన్య కృషి యోజన అందుబాటులోకి తీసుకురానున్నారు. పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక రూపొందిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బిహార్‌లో మఖానా రైతుల కోసం ప్రత్యేక బోర్డు, అధిక దిగుబడి విత్తనాల వృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక, పత్తి రైతుల కోసం ఐదు సంవత్సరాల ప్రణాళిక లాంటి నిర్ణయాలనూ వెల్లడించారు.

**బిహార్‌కు భారీగా కేటాయింపులు..**

కేంద్ర బడ్జెట్‌లో బిహార్‌కు భారీగా కేటాయింపులు జరిగాయి. ఈ ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వరాల వాన కురిపించింది కేంద్రం. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. బిహార్‌లో కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. పాట్నా IIT ని విస్తరించడంతో పాటు..బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల నిర్మాణం చేపడతామని తెలిపింది. వచ్చే వారం కొత్త ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు ప్రవేశపెడతామని చెప్పారు.. నిర్మలా సీతారామన్. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంచే విధంగా చర్యలు చేపట్టనుంది కేంద్రం. బీమాలో ఎఫ్‌డీఐని 74 శాతం నుంచి 100 శాతానికి అనుమతినివ్వనుంది. లక్ష ఇళ్ల నిర్మాణం కోసం 15వేల కోట్ల కేటాయించింది.

# సంస్కరణలు, ప్రోత్సాహకాలే రియల్‌కు ఊతం

- కేంద్ర బడ్జెట్‌పై క్రెడాయ్ హైదరాబాద్ మిశ్రమ స్పందన
- పన్ను రాయితీలు, మరిన్ని ప్రోత్సాహకాలతో మరింత బలోపేతం



వి. రాజశేఖర్ రెడ్డి,
అధ్యకులు, క్రెడాయ్ హైదరాబాద్



బి. జగన్నాథ్ రావు
ప్రధాన కార్యదర్శి, క్రెడాయ్ హైదరాబాద్

**విశాలభారతి, హైదరాబాద్ :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై క్రెడాయ్ హైదరాబాద్ స్పందించింది. ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా చేసుకుని బడ్జెట్ ప్రవేశపెట్టిన.. ఆర్థిక వృద్ధిలో కీలకమైన, ఉపాధి కల్పనలో ముఖ్య పాత్రను పోషిస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యత లేకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. ఇటీవల వెల్లడించిన ఆర్థిక సర్వే202425లో రియల్ ఎస్టేట్ రంగం ప్రాముఖ్యతను గుర్తించినా... బడ్జెట్‌లో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత రాలేదని అభిప్రాయపడ్డారు. అతి పెద్ద ఉపాధిని కల్పించే రంగాల్లో రియల్ ఎస్టేట్ ఒకటిగా ఉండగా... ఈ రంగాన్ని ప్రోత్సహించేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కొన్ని సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే రియల్ ఎస్టేట్ రంగం బాగుపడుతుందని వ్యాఖ్యానించింది. అయితే కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ పలు సూచనలు, సలహాలు చేసింది.

**టార్గెటెడ్ టాక్స్ ఇన్సెంటివ్స్ లేకపోవడం :** ప్రస్తుతం ఆదాయపు పన్ను రేట్ల నిలిపివేసినా... రియల్ ఎస్టేట్ పెట్టుబడికి నిర్ధిష్టమైన పన్ను ప్రోత్సహకాలు లేకపోవడంపై నిరాశాజనకంగా ఉందని పేర్కొంది. హౌజింగ్ లోన్ల మరిన్ని మినహాయింపులు, నిర్మాణ సామాగ్రి జీఎస్టీ తగ్గింపు వంటి చర్యలు అవసరమని వివరించింది. మౌలిక సదుపాయాలకు పెద్ద పీట : పట్టణాభివృద్ధికి రూ.1 లక్ష కోట్ల కేటాయించడం మౌలిక వసతుల కల్పనలో ముందడుగు పడింది. కానీ వేగంగా పెరుగుతున్న పట్టణీకరణతో దేశంలో మౌలిక సదుపాయాల డిమాండ్‌ను ఈ మొత్తం పరిష్కరించడానికి సరిపోదని వ్యాఖ్యానించింది. 2036 నాటికి హౌసింగ్ డిమాండ్ 93 మిలియన్ యూనిట్లకు చేరుతుందని అంచనాలు ఉండగా, మౌలిక వసతుల కల్పనకు మరింత ఆర్థిక ప్రోత్సహం అవసరం అని పేర్కొంది.

**ఆగిపోయిన ప్రాజెక్టలకు సరిపోని నిధులు:** ఆగిపోయిన హౌసింగ్ ప్రాజెక్టలను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధి కింద రూ. 15,000 కోట్లు కేటాయించడం స్వాగతించినా... అయితే ప్రస్తుత బ్యాక్‌లాగ్‌ను పరిష్కరించడానికి ఈ నిధులు సరిపోవని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆఫర్డబుల్ హౌజింగ్, మార్టిగేజ్ సంస్కరణలు : బడ్జెట్ లో ఆఫర్డబుల్ రేంజ్ ఇండ్లకు ప్రాధాన్యతనిచ్చినా... వడ్డీ రాయితీలు, మార్టిగేజ్‌లో మరిన్ని సంస్కరణలు అవసరమని పేర్కొంది. మెరుగైన పట్టణ ప్రణాళిక కోసం గతి డైనమిక్ పోర్టల్ ఆశాజనకమేనని రియల్ ఎస్టేట్ డెవలపర్‌ల కోసం ఆమోదాలు, ప్రాజెక్ట్ అమలును క్రమబద్ధీకరించడంలో దాని ప్రభావం అనిశ్చితంగానే ఉందని వ్యాఖ్యానించింది. రియల్ ఎస్టేట్ అనుబంధ పరిశ్రమలలో పెట్టుబడులను ప్రోత్సహించేలా సిమెంట్, ఉక్కు, నిర్మాణ సాంకేతికతతో సహా అనేక అనుబంధ పరిశ్రమలకు మద్దతునిచ్చే విధానాలతో ఆర్థిక వ్యవస్థపై మరింత సానుకూల ప్రభావం చూపుతుందని వివరించింది. రెండవ ఆస్తులపై నోషనల్ అద్దెను తీసివేయడం సానుకూలమైనదనీ, అయితే మార్కెట్ డిమాండ్‌ను ఉత్తేజపరిచేందుకు అద్దె గృహాలు, వాణిజ్య ఆస్తులలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి మరిన్ని ప్రోత్సాహకాలు అవసరమని, వీటితో పాటు సమర్థవంతమైన సంస్కరణలతో రియల్ ఎస్టేట్ రంగం మరింత బలోపేతం అవుతుందని భావించింది. అయితే వచ్చే వారంలో ప్రవేశపెట్టే పూర్తి బడ్జెట్ ప్రసంగంలో రియల్ రంగానికి అనుకూలమైన విధానాలను ఆశిస్తున్నట్లుగా వివరించింది.

# ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**తరువాయి భాగం:** ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉదయం 8.30 గంటల సమయంలో భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సలైట్ల ఏరివేత ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ ఎదురుకాల్పులు జరిగాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (DRG), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (STF), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF), దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్) సిబ్బంది ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరరాజ్ పి తెలిపారు.

**2025లో 48 మంది మృతి..**

పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టుల ఉనికిపై నిఘా వర్గాల సమాచారం మేరకు శుక్రవారం ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు ఐజీ తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం ఉందని సుందర్రాజ్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నందున మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్ కౌంటర్ తో ఈ ఏడాది ఇప్పటి వరకు చత్తీస్ గఢ్ రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్ కౌంటర్లలో 48 మంది మావోయిస్టులు హతమయ్యారు. జనవరి 16న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు.

# నేడు కులగణన రిపోర్టు

**తరువాయి భాగం:** కమిటీకి ప్లానింగ్ కమిషన్ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆయన ఛాంబర్లో కమిటీ భేటీ కానుంది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు దామోదర రాజ నర్సింహా, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మల్లు రవి హాజరు కానున్నారు. ఈ భేటీలో ప్లానింగ్ కమిషన్ సమర్పించిన కుల గణన నివేదికపై కమిటీ చర్చించనుంది. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం తెలంగాణ కేబినెట్ సమావేశమై కులగణన రిపోర్టుకు ఆమోదం తెలపనుంది. గణన నివేదికపై కమిటీ చర్చించనుంది. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం తెలంగాణ కేబినెట్ సమావేశమై కులగణన రిపోర్టుకు ఆమోదం తెలపనుంది.

**5న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..**

ఈ నెల 5న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానున్నది. కుల గణన నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనున్నది. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. కుల గణనపై కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. భేటీలో ఉత్తమ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ఆదివారం మంత్రివర్గ ఉప సంఘానికి కుల గణన నివేదిక అందుతుందని తెలిపారు. కుల గణన నివేదికకు ఆమోదం లభించిన తర్వాత దాని ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.



# పెరుగుతున్న ఇండ్ల ధరలు

“

దేశంలో రియల్ ఎస్టేట్ రంగం ఎత్తుపల్లాలను ఎదుర్కొంటున్నా... ధరలపై ఏమాత్రం ప్రభావం చూపడం లేదు. ముఖ్యంగా మెట్రో నగరాల్లో రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాలకు డిమాండ్ ఏమాత్రం తగ్గకపోవడంతో... క్రమంగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా దేశంలోని ప్రధానమైన నగరాల్లో ధరల ట్రెండ్‌పై పలు రియల్ ఎస్టేట్ అధ్యయన సంస్థలు వెల్లడించిన నివేదికల ప్రకారం... ఏడాది కాలంగా సింగిల్ డిజిట్ వృద్ధి నమోదైనట్లుగా చెబుతున్నాయి. ఇందులో ఇళ్ల ధరలతోపాటు, భూముల ధరలు క్రమానుగతంగా పెరగడం రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో కలిసి వచ్చే అంశమని తాజా అధ్యయనాల ద్వారా తేలింది. అయితే దేశంలో ఏ తీరుగా ధరల ట్రెండ్ కొనసాగుతుందనే అంశాన్నీ విశాలభారతి రియల్ టాక్‌లో తెలుసుకుందాం.

## దేశంలో తాజా ధరలపై రియల్ ఎస్టేట్ నివేదిక

## హాట్ కేకుల్లా మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్

**విశాలభారతి, హైదరాబాద్ :**

గతేడాది దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇళ్ల అమ్మకాలు తగ్గినట్లుగా పలు రియల్ ఎస్టేట్ సంస్థలు నివేదికలు వెల్లడించాయి. ఇదే సమయంలో అందుబాటు ధరల్లో ఉండే ఇండ్ల లభ్యత కూడా తగ్గిపోయిందనీ తేలింది. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో చూస్తే భూములు, ఇళ్ల అమ్మకాలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో... అసలు ధరల తీరు ఏవిధంగా మారుతుందనే విషయాన్ని అధ్యయనం చేశారు. అదే సమయంలో ఖాళీ జాగాల ధరలు, నిర్మాణ వ్యయం, లోన్లపై వడ్డీ రేట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ధరల ట్రెండ్‌ను పరిశీలించగా... అన్ని మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ ర్యాలీ క్రమంగా పుంజుకుంటున్నట్లుగా వెల్లడైంది.

ఇల్లు కొనుగోలు చేయాలన్నా లేదా సొంతంగా నిర్మించుకోవడానికి ముందు బడ్జెట్ అత్యంత ముఖ్యమైంది. అయితే చాలా మంది దీనికోసం బ్యాంక్ లోన్లు తీసుకుంటారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ధారించే వడ్డీ రేట్ల ఆధారంగా బ్యాంకులు హౌజింగ్ లోన్లపై వడ్డీలను వసూలు చేస్తోంది. ఆర్బీఐ కీలకమైన రెపో రేట్లను గరిష్ట స్థాయిలో వసూలు చేయడంతో బ్యాంకులకు రుణ గ్రహీతలు అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో హోం లోన్ల వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండటంతో నెలవారీగా చెల్లించే కిస్తీలు భారంగా మారుతున్నాయి. అయితే హోమ్ లోన్ ఫెసిలిటీ విరివిగానే అందుబాటులో ఉన్నా... ఇంకా హోం లోన్ తీసుకున్నప్పటికీ సరైన ఇంటిని సెలక్ట్ చేసుకోవడం పెద్ద టాస్క్ అవుతుంది. ఇందుకోసం అన్ని సదుపాయాలు ఉండే రెడీ టూ మూవ్ ప్రాజెక్టుల కంటే నిర్మాణ దశలో ఉండే ప్రాజెక్టులను ఎంపిక చేసుకోవడం వలన వడ్డీల భారాన్ని కొంత మేర తగ్గించుకునే అవకాశం ఉంటుంది. అయితే అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీస్‌ను ఎంపిక చేసుకునే ముందు ముఖ్యంగా స్థానికంగా ధరల ట్రెండ్, పరిసరాల్లో ఉన్న మౌలిక వసతులు, రాబోయే వసతులు, ప్రధానంగా రవాణా, తాగునీటి సరఫరా విషయాలను ముందుగా పరిశీలించి కొనుగోలు చేయడం వలన మార్కెట్ కంటే తక్కువ ధరలోనే అనువైన ఇండ్లను ఎంపిక చేసుకునే వీలు ఉంటుంది.

### మెట్రో నగరాల్లో ధరలు అప్ సైడ్...

దేశంలోని ప్రధానమైన ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాద్ నగరాల్లో ధరల ట్రెండ్ ప్రకారం పెరుగుదల నమోదైంది. అయితే ఈ ధరలను కూడా ఆయా నగరాల్లోని ప్రధాన రెసిడెన్షియల్, వాణిజ్య పరమైన ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని అధ్యయనం చేయగా... నగరం మొత్తం ఒకే తీరుగా ధరలు ఉండవనీ, సగటున ఈ ధరల పెరుగుదలను నమోదు చేసినట్టుగా నివేదికలు పేర్కొన్నాయి. బెంగుళూరు, చెన్నయ్ నగరాల్లో ధరల పెరుగుదల భారీగా ఉండగా, హైదరాబాద్, ఢిల్లీ నగరాల్లో అతి తక్కువ శాతం వృద్ధి నమోదు అయినట్లుగా వెల్లడించింది. ఈ లెక్కన మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులపై రాబడి మినిమమ్ గ్యారంటీ ఉంటుందనీ తేలింది.





### ఒక్క ఏడాదిలో 27.4శాతం వృద్ధి...

ఐటీ కేంద్రంగా పేరుగాంచిన బెంగుళూరు నగరంలో భూములకు అనూహ్య స్పందన ఉంది. ఓవైపు తాగునీటి కొరత, ట్రాఫిక్ సమస్యలు, ఇతర మెట్రో నగరాలతో పోల్చితే కాస్ట్ ఆఫ్ లీవింగ్ ఎక్కువే ఉన్నా... రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు పెరుగుతూనే ఉన్నాయి. దీంతో ఏటా బెంగుళూరు కేంద్రంగా ధరలు పెరుగుతున్నట్లుగా వెల్లడైంది.

బెంగళూరు నగరంలో చూస్తే చదరపు అడుగు ధర సగటున రూ. 11,010గా ఉంది. గతేడాది త్రైమాసికంతో పోలిస్తే 8.60 శాతం వృద్ధి చెందగా, ఏడాదిలో ఏకంగా 27.4 శాతం పెరుగుదల కనిపించింది. ఇక రెడీ టు మూవ్ ఇన్ ప్రాపర్టీస్ విషయానికి వస్తే చదరపు అడుగుకు రూ. 11,900పైగా ఉండగా.. నిర్మాణంలో ఉన్న విషయానికి వస్తే రూ. 10 వేలుగా ఉంది. ఈ లెక్కన ఏడాది క్రితం రూ. 50లక్షల పెట్టుబడితో ఓ రెసిడెన్షియల్ సెగ్మెంట్‌లో కొనుగోలు చేస్తే కనీసం చదరపు గజానికి రూ. 1000 1200 చొప్పున లాభంతో రూ. 5557లక్షలు కానుంది.

### చెన్నయ్‌లో 15శాతం ధరల పెరుగుదల...

కోస్టల్ ఏరియాగా, దక్షిణాధిలోనే అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ కారిడార్‌గా గుర్తింపు పొందిన చెన్నయ్ నగరంలో ధరలు భారీగానే పెరిగాయి. ఒక్క ఏడాది కాలంలో సగటున 15శాతం పెరుగుదల ఉంది. గతేడాది తొలి త్రైమాసికంతో పోల్చితే 5.20 శాతం మేర, ఏడాది కాలంలో 15.6శాతం మేర ధరలు పెరిగాయి. ప్రస్తుతం సగటు ధర చదరపు అడుగుకు రూ. 9300గా ఉండగా, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టుల ధరలు చదరపు అడుగుకు రూ. 91009300 మధ్య ఉన్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో రెడీ టూ మూవ్, అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీల ధరల్లో పెద్దగా వ్యత్యాసం లేకపోవడం గమనార్హం.

### ముంబైలోనూ ధరల దూకుడు...

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో రేట్లు గరిష్ట స్థాయిల్లో ఉన్నాయి. ఇక్కడ సగటున చదరపు అడుగు ధర ప్రస్తుతం రూ. 12,162 పలుకుతోంది. ఏడాదిలోపే 20.7 శాతం మేర వృద్ధి చెందాయి. త్రైమాసికం నుంచి చూస్తే 0.9 శాతం పెరుగుదల కనిపించింది. ఇక్కడ రెడీ టు మూవ్ ఇన్ ప్రాపర్టీస్‌లో చదరపు అడుగు ధర రూ. 27,725గా ఉండగా.. అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీస్‌కు రూ. 30,344 ధర పలుకుతోంది. అయితే పెట్టుబడి మొత్తం భారీ స్థాయిలో ఉండటంతో... ఇక వచ్చే రాబడి కూడా అదే స్థాయిలో ఉన్నట్లుగా తేలింది.

### హైదరాబాద్‌లోనూ తగ్గని క్రేజీ...

దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో రెండో అతిపెద్ద ఐటీ క్లస్టర్‌గా, వరల్డ్ క్లాస్ నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గధామంగా నిలుస్తోంది. కానీ గడిచిన ఏడాది కాలంలో నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది. ఈ క్రమంలో ప్రభుత్వ మార్పిడి, హైడ్రా కూల్చివేతలు, అస్పష్టమైన ప్రభుత్వ విధానాలతో మార్కెట్ ఒడిదొడుకులకు గురైంది. దీంతో కొత్త ప్రాజెక్టుల నిర్మాణం కొంత మేర తగ్గిన... బిల్డర్లు కూడా పేరుకుపోయిన ఇన్వెంటరీ తగ్గించుకోవడంపై దృష్టి పెట్టారు. ఇక కొనుగోలుదారులు కూడా హైడ్రా కూల్చివేతలతో కొంత మేర భయాందోళనకు గురైంది. ఇటీవల హైడ్రా పనితీరులో వచ్చిన మార్పులతో నగరంలో రియల్ ఎస్టేట్ రంగంలో మళ్లీ తేరుకుంటుంది. అయితే ధరల ట్రెండ్‌ను పరిశీలిస్తే హైదరాబాద్ నగరంలో సగటున చదరపు అడుగు ధర రూ. 7703పలుకుతోంది. ఇది ఏడాది ప్రాతిపదికన చూస్తే 11.7 శాతం పెరగ్గా.. కిందటి త్రైమాసికంతో పోలిస్తే 5.2 శాతం పెరిగింది. అదే రెడీ టు మూవ్ ఇన్ ప్రాపర్టీస్‌లోనైతే చదరపు అడుగుకు రూ.9000గా ఉండగా.. అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీస్‌లో ధర రూ. 7500 నుంచి మొదలవుతుంది. కేవలం ఇదీ ఐటీ కారిడార్ సమీపంలో ఉండే ప్రాంతాలకే పరిమితం అవుతుండగా... నార్త్, సౌత్ సిటీలోని ప్రాంతాలతో పోలిస్తే ధరల మధ్య భారీ వ్యత్యాసమే ఉంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
02.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి కొలువుదీరిన తర్వాత ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఇది 140కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని కొనియాడారు. దీంతో పొదుపు , పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్‌వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. " భారత అభివృద్ధి ప్రయాణంలో ఈ బడ్జెట్ ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. అనేక రంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నాం. బడ్జెట్‌లు సాధారణంగా ఖజానాను పెంచేందుకు ఉద్దేశించింది. ఈ బడ్జెట్‌లో రూ. 12 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు.అన్ని ఆదాయ వర్గాలకు పన్నులను తగ్గించారు. ఇది మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరం" అని ప్రధాని పేర్కొన్నారు. అణు ఇంధన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు తలుపులు తెరవడం వంటి చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకు వచ్చిన గొప్ప సంస్కరణలు అన్నారు.ఉద్యోగాల రంగాలన్నిటికీ బ ప్రాధాన్యం కల్పించడమైందని చెప్పారు.

# మేము అడిగినవి ఏవీ కేంద్రం ఇవ్వలేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా.. బడ్జెట్‌లో రాష్ట్రానికి మోదీ సర్కార్ ద్రోహం చేసిందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే బడ్జెట్లో కేటాయింపులు చేశారని.. ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే నిధులు ఇచ్చారని విమర్శించారు. కేంద్ర జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతం ఉన్నా నిధులు మాత్రం కేటాయించలేదని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. పన్నుల రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని, గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతోనే తెలంగాణను చిన్నచూపు చూశారని ఆయన చెప్పారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో అలజడి..

**తరువాయి భాగం**

మంత్రులు వ్యవహరిస్తున్న తీరుపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలు.. భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు చేసినట్టు తెలుస్తోంది. ఈ 10 మందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు రెండు రోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్టు సమచారం. 10 మంది ఎమ్మెల్యేల సమావేశంపై కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. మంత్రులతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్టు సమాచారం.అయితే.. అధికారులు ఎవరూ సమావేశానికి రావద్దని ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఏదో జరుగుతోందనే చర్చ నడుస్తోంది. ఈ 10 మంది ఎమ్మెల్యేల్లో ఉమ్మడి వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి, భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళీ నాయక్, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, లక్ష్మీకాంత్, దొంతి మాధవరెడ్డి, బీర్ల ఐలయ్య రహస్యంగా భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది.ఈ ఎమ్మెల్యేలు ముగ్గురు మంత్రులపై గుర్రుగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే.. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్టు తెలుస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అవ్వడంతో పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అటు కేసీఆర్ కూడా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదని హెచ్చరించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేల రహస్య భేటీ అంశం తెరపైకి వచ్చింది. దీంతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# తెలంగాణకు గుండు సున్నా..

**తరువాయి భాగం**

అంశాలను ప్రస్తావించలేదు. మెట్రో రెండో దశ విస్తరణకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని కూడా కేంద్రం అటకెక్కించింది. ముచ్చర్లలో ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వలేదు. దీంతో పాటు ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉంటున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతోపాటు నిధులు ఇవ్వాలని కోరినా కేంద్రం పట్టించుకోలేదు. ఐటీఐఆర్‌ను అటకెక్కించింది. నదుల అనుసంధానాన్ని కీలకమైన అంశంగా భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం మూసీ-గోదావరి లింకేజీకి నిధుల అంశాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క రూపాయి కూడా తేలేక పోయారనే విమర్శలు వస్తున్నాయి.

**హైదరాబాద్‌లో 'జీరో' ఫ్లెక్సీలు..**

తెలంగాణ రాష్ట్రానికి జీరో బడ్జెట్ అంటూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి. ఇవాళ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఈ బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు మొండి చేయి చూపించడంతో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి. TELANGANA GETS ZERO IN UNION BUDGET అంటూ ఫ్లెక్సీలు వెలియగా ZEROలో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**తెలంగాణను నిండా ముంచారు: కేటీఆర్**

పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్ చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందని, తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారి వల్ల కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు.

**ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు: సీఎం రేవంత్**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 20252026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను శనివారం (ఫిబ్రవరి 1) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. 'కేంద్ర ప్రభుత్వానికి మనం అడిగింది ఏంటి? వాళ్లు ఇచ్చింది ఏంటి?' అని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై చర్చించినట్లు తెలిసింది.



# పౌరుల సహకారంతో మున్సిపాలిటీలో మెరుగైన సేవలు

## ప్రజా సేవకు ప్రత్యేక అధికారుల పాలనలో చొరవ

## పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

## విశాలభారతితో ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి

**మున్సిపాలిటీ పరిధిలోని పౌరుల సహకారంతో మెరుగైన సేవలను అందించేందుకు తామేప్పడూ సిద్ధమేనని పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కమిషనర్ రవీంధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలోని స్థానిక సంస్థల పదవీ కాలం ముగియడంతో... రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించిందనీ, ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, మీర్‌పేట్, పెద్ద అంబర్‌పేట్, షాద్ నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు అదనపు జిల్లా కలెక్టర్ ప్రతీమా సింగ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించగా, ఆమె ఆదేశానుసారం మున్సిపాలిటీ పరిధిలో పౌర సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు కృషి చేస్తామని రవీంధర్ రెడ్డి తెలిపారు. ఇక ప్రత్యేక పాలనలో పారిశుధ్ద్యం, భవన నిర్మాణ అనుమతులు, పౌర సేవలు, పన్ను బకాయిల వసూళ్లకు ప్రత్యేక దృష్టి సారించామని విశాలభారతితో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.**

రంగారెడ్డి జిల్లా పరిధిలో అత్యంత కీలకమైన మున్సిపాలిటీల్లో పెద్ద అంబర్ పేట్ ఒకటి. 24వార్డులతో ఉన్న మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లుగా తెలిపారు. అన్ని వార్డుల నుంచి చెత్త తరలించేందుకు అవసరమైన కార్మికులతోపాటు 194 ఆటోలు, 7 ట్రాక్టర్లు, 7 జేసీబీలు, ఒక డోజర్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. అయితే పెద్ద అంబర్ పేట్ పరిధిలో గతంలో ఉండే డీఆర్‌సీ మూతపడింది. దీంతో జీహెచ్ఎంసీ పరిధిలోని నాగోల్ డీఆర్‌సీకి తరలించి మున్సిపాలిటీ పరిధిలో చెత్త నిలవకుండా చర్యలు తీసుకున్నట్లుగా తెలిపారు. అదేవిధంగా బర్త్, డెత్, ట్రేడ్, ఇతర లైసెన్సుల జారీలోనూ ఎలాంటి జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా తెలిపారు.

**పరిశీలనలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు**

మున్సిపాలిటీ పరిధిలో ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం కోసం 42వేల దరఖాస్తులు రాగా, ఇందులో 9వేలకుపైగా దరఖాస్తలు తమ పరిధిలోకి రావన్నారు. హయత్ నగర్, బాటాసింగారం, హయత్ నగర్ వంటి పరిసరాల గ్రామాల్లో ఉన్న ఆస్తులను తమ పరిధిలో దరఖాస్తు చేసుకోవడం తిరస్కరించినట్లుగా తెలిపారు. మిగిలిన 33వేల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, 6వేల దరఖాస్తులను ఎల్2 దశలో ఉన్నాయని వివరించారు. అయితే మూడు దశల్లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ సాగుతుందన్నారు. అయితే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీల శాఖల అధీనంలో ఉండటంతో.. కొంత జాప్యం జరుగుతుందన్నారు. మూడు శాఖల మధ్య సమన్వయ లోపం కూడా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగంగా సాగడం లేదన్నారు. మున్సిపాలిటీ నుంచి తమ సిబ్బంది వేగంగానే దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. కానీ... ఇతర శాఖల నుంచి పరిధిలో కొంత జాప్యం జరుగుతున్న... కో ఆర్డినేషన్‌తో దరఖాస్తుల పరిశీలన త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

**పనిభారంలోనూ వేగంగా అనుమతులు..**

హైదరాబాద్ కోర్ సిటీకి సమీపంలో ఉండటంతో... రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద అంబర్‌పేట్ కేంద్రంగా ఉంది. ఈ క్రమంలో శరవేగంగా రెసిడెన్షియల్ రంగం పుంజుకున్నది. దీంతో భవన నిర్మాణ అనుమతుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అయితే పెరుగుతున్న నిర్మాణాలకు అనువుగా అనుమతులను సకాలంలోనే జారీ చేస్తున్న... సిబ్బంది కొరత ఉందన్నారు. దీంతో కొన్ని దరఖాస్తుల పరిశీలన పెండింగ్‌లో పడుతుందన్నారు. అదేవిధంగా టీఎస్ బీపాస్ ద్వారానే తమ అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామని వివరించారు. జీహెచ్ఎంసీకి చెందిన ఏపీఓకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారంలో రెండ్రోజులు మున్సిపాలిటీ పరిధిలో అధికారులు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. పూర్తి స్థాయి టీపీఓ నియామకంతో సమస్య పరిష్కరించి, మరింత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామన్నారు. అవసరమైన సిబ్బందిని మున్సిపాలిటీకి కేటాయించాలని ఇప్పటికే శాఖాధిపతుల దృష్టికి తీసుకెళ్లినట్లుగా వివరించారు.




**మెరుగైన పాలనలో రాజీ లేదు...**

**ప్రత్యేక అధికారుల పాలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వర్తించేలా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. బల్దియా పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ఏమాత్రం రాజీపడేది లేదన్నారు. అవసరమైతే మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రతిమా సింగ్ సారథ్యంలో జిల్లాలోనే మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక నిర్దేశిత లక్ష్యం మేర పెండింగ్ బకాయిలు వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని మార్చి నాటికి పన్ను బకాయిల వసూళ్లు అవుతాయన్నారు. ఇప్పటికే ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని, సంబంధిత దరఖాస్తులను ప్రభుత్వానికి అందజేశామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేసినట్లుగా పేర్కొన్నారు.**

**తట్టి అన్నారంలో మురుగు వరదకు చెక్...**

మున్సిపాలిటీ పరిధిలో వరద, మురుగు నీరు నిలిచే తట్టి అన్నారం ప్రాంతంలో సమస్యను పరిష్కరించేలా నిధుల కేటాయింపులు జరిగినట్లుగా తెలిపారు. ఈ క్రమంలో తట్టిఅన్నారంలో 16 కాలనీలకు సంబంధించిన మురుగు నీటి ట్రంక్ లైన్నిర్మాణానికి రూ.10 కోట్లు, పెద్ద అంబర్పేట్ నుంచి పసుమాముల వరకు గతంలో మంజూరు చేసిన ట్రంక్లైన్ నిర్మాణానికి రూ. 6 కోట్లు, మున్సిపాలిటీలో విలీనమైన నాలుగు కొత్త గ్రామాలను కోటి రూపాయాలతో అభివృద్ధి చేయాలని ఆమోదం ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇటీవల రూ. 34 కోట్ల ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నుంచి వచ్చిన నిధులను మున్సిపాలిటీ పరిధిలో వినియోగించాలని ఎమ్మెల్యే సూచించినట్లుగా వివరించారు. ఆయా నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగిస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామన్నారు. జిల్లాలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా పెద్ద అంబర్ పేట్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక బల్దియా పరిధిలో కుక్కల బెడద లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, వాటి సంతతిని నియంత్రించేలా 820 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను కూడా చేపట్టామన్నారు. అయితే పూర్తి స్థాయి వెటర్నరీ సదుపాయాలు లేకపోవడంతో... జీహెచ్ఎంసీ పరిధిలోని వెటర్నరీ సేవలను వినియోగించుకుంటున్నామని వివరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
02.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# పని తగ్గ వేతనం చెల్లించాలి

- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం డిమాండ్

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

మున్సిపల్ కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం డిమాండ్ చేశారు.శనివారం చందానగర్ సర్కిల్ 21లో మున్సిపల్ కార్మికుల సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి చందు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో యేసురత్నం పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో బతకీడుస్తున్న కార్మికులు, ఉదయాన్నే నాలుగు గంటలకు నిద్రలేచి ఇంటి పనులు చేసుకుని ఐదింటి వరకు విధులకు హాజరై 8 గంటల వరకు వీధిలోని రోడ్లను పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నప్పటికీ వారి జీవితాల్లో మాత్రం ఎలాంటి శుభ్రత, భద్రత,లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి మోసం చేశారని గుర్తు చేశారు.ఇటీవల కాలంలో ప్రధాని మోడీ మున్సిపల్ కార్మికుల కాళ్లు కడిగి వాళ్ళని ఏదో ఉద్ధరించినట్లుగా వ్యవహరించారే తప్ప ఇప్పటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలపై ,వారి సంక్షేమం కోసం ఎలాంటి లాభం చేకూర్చే పనులను ఒక్కటి చేపట్టలేదన్నారు.ఇలా గతంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరికి వారు మున్సిపల్ కార్మికుల సమస్యలను గాలి వదిలేశాయని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరి సమస్యలను విని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేష్ సహాయ కార్యదర్శి విజయ, మొగులమ్మ, మల్లయ్య, దేవేందర్,రమేష్, మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా కల్పన నియామకం



**సికింద్రాబాద్, విశాలభారతి :** సికింద్రాబాద్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలుగా బౌద్ధ నగర్ డివిజన్ పార్సిగుట్టకు చెందిన చింతల కల్పన రాజేందర్ నియమితులయ్యారు. రెండవసారి కూడా ఆమెనే మహిళ అధ్యక్షురాలుగా నియమించడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాంపల్లి గాంధీభవన్ లో ఏఐసీసీ మహిళ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సుజాత రావు, సికింద్రాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కవిత చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- ఓయూలో కేసీఆర్ కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్
- BRSV రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్



**ఓయూ,విశాలభారతి:** ఫిబ్రవరి 17న , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనిర్సిటీ 'H' గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కేసీఆర్ కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రారంభించారు. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, వల్లమల్ల కృష్ణ, తొట్ల స్వామి యాదవ్, వీరబాబు, మంద సురేష్, బి ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, పడాల సతీష్, టైగర్ రఘురాం, గుండగాని కిరణ్ గౌడ్, వేల్పుగొండ వెంకటే, జంగయ్య, దశరథ్,జిల్లా నాగయ్య రమేష్ గౌడ్ ,కాటం శివ,రామకృష్ణ,సందీప్, నాగేందర్ అవినాష్ ,ప్రశాంత్ రెడ్డి,మిద్దె సురేష్,విద్యార్థులు పాల్గొన్నారు.మొదటి రోజు పలువురు క్రీడాకారులు కార్యక్రమంలో సత్తా చాటుకున్నారు. డా.కిషోర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



బాధితుడికి సీఎం సహాయనిది ఎల్ఓసి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

# ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

ప్రజల సంక్షేమం,అభివృద్దే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో రూ.2.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ను వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ కాలనీకి చెందిన గంగాధర్ రావుకు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు లాంటిదని, ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అభాగ్యులకు, అత్యవసర వైద్య చికిత్సలకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు విమల,స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు.

# పనులు వేగవంతంగా పూర్తి చేయండి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు సెవెన్ హిల్స్ వద్ద చేపడుతున్న నాలా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ప్రతి ఏటా సెవెన్ హిల్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల లో భాగంగా స్వామివారి ఊరేగింపును నిజాంపేట్ రోడ్ లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా దేవాలయ ఈవో బ్రహ్మోత్సవాల ఊరేగింపులకు పనులు ఆటంకంగా మారాయని తమ దృష్టికి తీసుకురావడంతో అభివృద్ధి పనులు ఆటంకం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారి ఏఈ రాజీవ్ ను కోరారు. అలాగే డివిజన్ పరిధిలో అత్యవసర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఆయా కాలనీలో ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్,వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో సత్యనారాయణ, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



# రామాయణం ,భగవద్గీత, మహాభారతం పద్యాలపై పోటీలు

- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం
- జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సదా వెంకట్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**

రామాయణం భగవద్గీత , మహాభారతం శతక పద్యాల ఆవశ్యకతను పెంపొందించడానికే విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు జ్ఞాన సరస్వతి దేవాలయం వ్యవస్థాపకుడు సదా వెంకట్ అన్నారు. శ్రీ శ్యామల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాచారం మండలంలోని నందివనపర్తిలో శనివారం జ్ఞాన సరస్వతి ఆలయంలో 18 పాఠశాలల విద్యార్థులకు రామాయణ భగవద్గీత, శతక పద్యాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. శతక పద్యాల వ్యక్తిగత విభాగంలో మొదటి రెండవ బహుమతులు అనంత లక్ష్మి (పుడమి స్కూల్, యాచారం) కీర్తన (కేజీబీవీ, ఇబ్రహీంపట్నం) సాధించారు. భగవద్గీత వ్యక్తిగత విభాగంలో మొదటి రెండవ బహుమతులు సాయిశ్రీ (ఏడుమర్ట్ స్కూల్, హయత్ నగర్), అనంత లక్ష్మి (పుడమి స్కూల్, యాచారం), రామాయణంపై గ్రూపుల వారీగా మొదటి మరియు రెండవ బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్, ఆరుట్ల, గౌతమి విద్యాలయం, నందివనపర్తి బహుమతులు గెలుచుకున్నాయి. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకై పోటీలు నిర్వహించామని పోటీల్లో విద్యార్థులు ఆయా అంశాలపై అత్యద్భుతమైన సమాధానాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల విద్యాధికారి పాండు రంగారెడ్డి ,మంచాల మండల విద్యాధికారి రాందాస్ , జడ్జిలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పప్పు నాగేశ్వర్ రావు , భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రేగులకుంట చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు.

# చందానగర్ రేగులకుంట చెరువు సుందరీకరణ

- రూ.60 లక్షలతో అభివృద్ధి
- మురుగు నీటి కాలువ నిర్మాణ పనుల పూర్తి
- పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ.

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీకి అనుకొని ఉన్న రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికుల ఎన్నో ఏళ్ల సమస్య రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను పూర్తిచేసి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించామన్నారు. చెరువుల్లోకి కలుషిత మురుగునీరు చేరకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటిమళ్లింపు కాలువ పనులు కూడా పూర్తి చేశామన్నారు. రూ.60 లక్షలతో చెరువు చుట్టూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కంచెను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం నాయకులు ఎర్రగుల శ్రీనివాస్ యాదవ్,సందీప్ రెడ్డి, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- రంగారెడ్డి జిల్లాలో 185 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 1,47,211 ఇంటర్మీడియట్ విద్యార్థులు
- ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచన

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**

మార్చి5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 5న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని సూచించారు. సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుషిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ వైద్యులకు సమాజంలో గుర్తింపు

- ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్
- వైద్యాధికారిణి డాక్టర్ సక్కుబాయిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనందని, ప్రజల్లో ఆదరణ పొందిన వైద్యులకు నిరంతరం గుర్తింపు ఉంటుందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ కు చెందిన వైద్యాధికారి ణి డాక్టర్ సక్కు బాయి పదవీ విరమణను పురస్కరించుకొని శనివారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో ఆమెను పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ సక్కు బాయి సేవలు చిరస్మరనీయంగా నిలుస్తాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
02.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

యాచారం మండలంలోని తాడిపర్తి 33 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఏఈ జీవన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడిపర్తి 11 కేవి ఫీడర్ పరిధిలోని తాడిపర్తి గృహాలకు, కోళ్ల ఫారాలు, వ్యవసాయ పోలాలకు, ఇండస్ట్రియల్ , గంటా ఫుడ్స్ కంపెనీ, శ్రీవేట్ హేచరీస్, సింహాద్రి పౌల్ట్రీకి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# ఔట ఆధ్వర్యంలో సత్కారాలు

**ఓయూ,విశాలభారతి:**

రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయల్లో పనిచేస్తున్న ప్రొపెసర్స్ వయోపరిమితి పెంపుకోసం కృషి చేసిన,ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వి.బలకిష్ట రెడ్డి , వైస్ చైర్మన్ ప్రొ. ఇటుకల పురుషోత్తం , ఎల్ ఎల్ సి ప్రొ. కోదండరాం లను శనివారం ఓయూ ఔట ఆధ్వర్యంలో వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. వయోపరిమితి పెంపుకోసం కృషి చేసిన తోడ్పాటు ఇచ్చిన వారికి అధ్యక్షుడు ప్రొ. మనోహర్ కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి సెకరేటరి ప్రొ. శ్రీరాం వెంకటేష్, ఔట కార్యవర్గ సభ్యులు ప్రొ. సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ. టి.గంగాధర్ ,ప్రొపెసర్స్ డీన్ ప్రొ. కృష్ణయ్య , ప్రొ. కిషన్, ప్రొ. రాంచందర్ , ప్రొ. శ్రీను నాయక్,ప్రొ. లక్ష్మ రెడ్డి, ప్రొ. మురలీధర్ రెడ్డి, ప్రొ. విజయ్ కుమార్, ప్రొ. కొటేశ్వర్ , ప్రొ. జగదీష్ ,ప్రొ. హరిసింగ్ నాయక్, ప్రొ. అరవింద్ ప్రొ.సోమేశ్వర్, ప్రొ. యాదగిరి, ప్రొ. కొటేస్వర్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫరం

- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- వేలాడుతున్న విద్యుత్ వైర్లు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం పొంచి ఉంది పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ శ్రీనగర్ కాలనీ వార్డు నెంబర్ 3లో ఉన్న ట్రాన్స్ఫార్మ చుట్టూ ట్రాన్స్కో అధికారులు కంచె ఏర్పాటు చేయకపోవడంతో పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ట్రాన్స్ఫార్మర్ కాలనీ కి మెయిన్ రోడ్ కావడం వాళ్ళ నిత్యం రాకపోకలు జరిగే ప్రాంతంకు ఆనుకొని ఉన్న ఈ ట్రాన్స్ఫార్మ కు కంచె ఏర్పాటు చేయాలి అని కాలనీ వాసులు చెప్పిన పేడ చెవిన పెడితున్నారు చుట్టు పక్కల ఉన్న వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎక్కువ మంది చిన్నారులు విద్యార్థులు కాలనీ వాసులు నిత్యం ఈ ప్రాంతం నుండి తిరుగుతూ ఉంటారని వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలుమార్లు చెప్పిన విద్యుత్ అధికారులు... నిర్లక్ష్యం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూరా కాంచన ఏర్పాటు చేయాలని ప్రజలు కాలనీవాసులు కోరారు.

# మల్ రెడ్డి కి మంత్రిపదవి ఇవ్వకుంటే పార్టీ రాజీనామాకు సిద్ధం

- రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక
- ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు గౌని బాలరాజ్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ రేవంత్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థం గా పనిచేసిన నాయకుడని, పార్టీ పట్ల తన నిబద్ధతను చూపించిన నాయకుడనీ కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీ కట్టబెట్టారని గుర్తు చేశారు. మల్ రెడ్డి కి మంత్రిగా అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి కి మంత్రి పదవి దక్కకపోతే కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు మూకుమ్మడిగా అందరూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు.



# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

- సన్మానించిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

మంచాల మండలంలోని రంగాపూర్ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందిన రేణుక కు రాష్ట్ర పిడి , పిఈటి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, జిల్లా ఉపాధ్యక్షురాలు యాదమ్మ పూలమాలలు, శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. రేణుకక్రమశిక్షణతో,స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందిందన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతార ని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, సంఘనాయకులు,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి

- రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి**



రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేశ్ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో ఉన్న 14,15వ బ్లాక్ లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో భాగంగా శనివారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్య జ్యోతి, జలమండలి అధికారులు నాయక్ తో కలిసి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బస్తిలో పర్యటించారు. గతంలో ఎప్పుడో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వల్ల ప్రతి రోజు డ్రైనేజీ నీరు రోడ్ల మీద పొంగి పొర్లుతుందని, దీంతో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే నూతన ప్రతిపాదనలు తయారు చయాలని జలమండలి అధికారులకు కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆదేశించారు. సీసీ రోడ్డు కోసం కూడా ప్రతిపాదన తయారు చేయాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను కోరారు. కార్యక్రమంలో పీటర్ సామ్యూల్, సామ్యూల్ వినయ్ కుమార్, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, సామ్రాట్ , శాంతమ్మ, చాకలి నర్సింహ, సీఎం మల్లేష్, శ్రీకాంత్ నాయక్, శివ కుమార్, హన్మంతు, బైకాన్ నవీన్ యాదవ్, ఈర్ల మహేష్, గోపి, బలరాం తదితరులు.



# దేవాలయం నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేసిన పృథ్వీరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:**

పటాన్ చెరు మండలంలోని ఇస్నాపూర్ పరిధిలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డు మెంబర్ యాదగిరి, గ్రామస్తులు సమక్షంలో విరాళం మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్నట్టు చెప్పారు. తమ ట్రస్టు ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. పేద ప్రజలకు, ఆలయాల నిర్మాణానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని పృథ్వీ రాజ్ తెలిపారు.

# అంకెల గారడీలా కేంద్ర బడ్జెట్

- పొదుపుకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్
- ఎస్టియుటీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



కేంద్ర బడ్జెట్ అంకెల గారడీగా మారింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తక్కువ వేతనం ఉన్న ఉద్యోగులకు మాత్రమే ఉపయోగకరంగా ఉందనీ ఎస్టియుటీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాండర్డ్ డిడక్షన్ తో కలుపుకొని రూ. 12.75 లక్షల ఆదాయం కన్నా ఒక్క రూపాయి ఎక్కువైనా రూ .4 లక్షల నుండి పన్ను విధించే స్లాబుల విధానం సరి అయినది కాదనీ అన్నారు. దీని మూలంగా రూ . 67,300 మూల వేతనం కన్న ఎక్కువ ఉన్న ఉద్యోగులు అందరు పన్ను రూపేణా రూ . 60 వేలకు పైగా చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ నూతన పన్ను విధానంలో పొదుపు చేయడానికి ప్రాధాన్యత లేకపోవడం మధ్యతరగతి వేతన జీవులకు నిరాశ మిగిల్చిందని పేర్కొన్నారు. గృహ రుణాల వడ్డీ, భవిష్య నిధి పొదుపులు, పిల్లల ట్యూషన్ ఫీజులకు గతంలో వర్తించిన మినహాయింపు నూతన రిజిమ్ లో లేకపోవడం అంకెల గారడిగానే భావించవచ్చన్నారు.



# ఫిబ్రవరి 9న విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, 1వ వార్డు రాజీవ్ గృహకల్పలో ఫిబ్రవరి 9వ తేదిన జరగనున్న భారీ బహిరంగ సభ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే , డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు దండెం రాంరెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కమిటీ సభ్యులు పనికెర కృష్ణ, మంచాల మరయ్య, తునికి భాస్కర్, నల్ల యాదయ్య, బాబురావు, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్ కు అవకాశం సద్వినియోగం చేసుకోండి

- తీగుల్ల పద్మారావు గౌడ్ శాసనసభ్యులు

**సికింద్రాబాద్,విశాలభారతి:**



దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ పొందడం కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి .ఈ నెల 1 నుంచి 5 వ తేదీ వరకు దరఖాస్తుకు మీ సేవా కేంద్రాల్లో అవకాశం ఉందని శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ గారు తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న దివ్యంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని ఆయన సూచించారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్నవారికి వారు పరీక్ష చేసుకోవాల్సిన ఆసుపత్రి వివరాలతో స్లాట్ (తేదీ,సమయం) కేటాయించడం జరుగుతుంది. సకలాంగులు పించన్లు, ఇతరత్రా సదుపాయాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కోసం సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని పద్మారావు గౌడ్ గారు సూచించారు.



# జిహెచ్ఎంసిలో నిధుల కొరత

- కాలనీలో అభివృద్ధి పనులు ఆలస్యం
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్లోని షిరిడి నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందిలు పడుతున్నారని తెలపడంతో, కార్పొరేటర్ స్పందించి కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవటం మరియు జిహెచ్ఎంసిలో నిధుల కొరత వల్ల అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రాజేందర్ రెడ్డి సహకారంతో డివిజన్లో పలు అభివృద్ధి పనులు చెప్పటం జరుగుతుందని, అదేవిధంగా సంబంధిత జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో మాట్లాడి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, విక్రమ్, వీరబాబు , రవీందర్, నర్సింగ్ రావు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**వాజేడు, విశాలభారతి:**



మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన వాసం నాగలక్ష్మి ఇటీవల ద్విచక్ర వాహనం పై నుండి కింద పడి తలకు తీవ్రంగా గాయం కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వాసం నీలాద్రి కి అందజేయడం జరిగింది. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకట రావు బాధిత కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలియజేశారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల వాసు బాబు పాల్గొన్నారు.

## ఇంజమూరి రవీందర్ కు మాతృవియోగం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** అనాజ్ పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఇంజమూరి రవీందర్ మాతృవియోగం ఇంజమూరి బాలమ్మ శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. స్థానిక నాయకులు విషయం తెలియజేయడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు దండెం రాంరెడ్డి బాలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

- 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానం కార్యక్రమం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు ను స్థానిక కాలనీవాసులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ గా మరియు చైర్ పర్సన్ గా 5సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినందుకు స్థానిక కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు పెద్దలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ ఉప్పల్ ఎమ్మెల్యే



**నాచారం, విశాలభారతి:** మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపన రూపాయలు 3 కోట్లతో ఏర్పాటు చేసినటు వంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు.అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్,లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంపు

- డివైన్ వాల్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ
- మౌంట్ ఫార్ట్ సోషల్ ఇనిస్ట్యూట్ ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమముల మూడో వార్డు కలానగర్ బస్తీలో డివైన్ వాల్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ నుండి ఫాదర్ సురేష్ సహకారంతో మౌంట్ ఫార్ట్ సోషల్ ఇనిస్ట్యూట్ ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందాని ఈ ప్రాంతంలో స్థానికకంగా కూలి పనులు చేసుకుంటూ జీవనోపాధి చేసుకొనే ప్రజలకు ఈ క్యాంపు ద్వారా వాళ్లకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ క్యాంపు ను నిర్వహించడం జరిగిందని తెలిపారు, వైద్య పరీక్షలు చేసిన అనంతరం మందులను పంపిణీ చేయడం జరిగిందని ఈ యొక్క క్యాంపులో 250 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క క్యాంపును బస్తీ వాసులు సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వల్లాల మంజుల పాల్గొన్నారు అలాగే స్థానిక నాయకులు లగ్గోని మహేష్ గౌడ్ , శెట్టి నవీన్ గౌడ్. వి నాగరాజు ,నర్సులు స్వాతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం బడ్జెట్‌లో పేదల సంక్షేమాన్ని విస్మరించింది

- ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



**సూర్యాపేట,విశాలభారతి:** గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, పేదలకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కేటాయింపులలో తీవ్ర అన్యాయం జరిగిందని ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం పార్లమెంట్ లో తీసుకురావాలని కోరుతున్న ఆ డిమాండ్ ను బడ్జెట్ లో ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులలు ఆధారపడిన ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయింపులలో మొండి చేయి చూపారని అన్నారు. ఉపాధి హామీని పట్టణ ప్రాంతాలకు విస్తరించడం కోసం బడ్జెట్ లో కనీసం ప్రస్తావన లేదన్నారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న గ్రామీణ పేదలకు 100 రోజుల నుండి 200 రోజులకు ఉపాధి హామీ పనులు పెంచాలని, రోజు కూలి 600 ఇవ్వడం కోసం అదనపు నిధులు పెంచాలని డిమాండ్ ను బడ్జెట్ లో ప్రతిపాదనలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. బడ్జెట్ లో కార్పోరేట్ శక్తులకు రాయితీలు ప్రతిపాదించారని అన్నారు. పేదలకు ఇచ్చే సబ్సిడీలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కు నిధులు పెంచలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను ఇస్తామని చెప్పిన హామీ నీటి మూటలుగా మారాయి అన్నారు. ప్రైవేటు విద్యా ,ఉపాధి రంగాల్లో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు అమలు చేయకుండా సామాజిక అసమానతలను, ఆర్థిక అసమానతలను ఏ విధంగా తగ్గించడానికి అవకాశం ఉందో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.


# ఇంటికో డప్పు, సద్ది మూటతో కదలిరండి

- లక్ష డప్పులు, వేల గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణలో దళిత నాయకులు

**విశాలభారతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో శనివారం ఎస్సీ వర్గీకరణ సాధనకై లక్ష డప్పులు, వేల గొంతుకలు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7 న, హైదరాబాదులో జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ పిలుపునిచ్చారు. నాయకులు ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుండి ఒక డప్పు తీసుకొని, ఊరుకో బస్సు పెట్టుకుని, సద్ది కట్టుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కండే సుధాకర్, అంబేద్కర్ సంఘ నాయకులు, కాంగ్రెస్ నాయకులు గజ్జెల సురేష్, తాళ్లపల్లి ఆశీర్వాదం, శిక సురేష్, బుగ్గ సుధీర్, మాడుగుల వీరస్వామి, పోచయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**విశాలభారతి,కూకట్ పల్లి:** ఎప్పటిలాగే ఈసారి కూడా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేశారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ విమర్శించారు. మోడీ దేశానికి ప్రధానమంత్రిలా కాకుండా ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనే భావిస్తున్నారని రమేష్ ధ్వజమెత్తారు. ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ప్రతిసారి మొండి చేయి చూపటం మోడీకి అలవాటుగా మారిందన్నారు. మోడీ చేతుల్లో కీలు బొమ్మగా మారిన నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కనీస స్థాయిలో కూడా నిధులు విదల్చలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసి పోయాడని అలాంటి పరిస్థితుల్లో మోడీ రాష్ట్రానికి పెద్దన్నలా ఉండి నిధులు కేటాయించి ఆదుకోవాల్సింది పోయి పెద్ద మొండి చేయి చూపించారని రమేష్ తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులోనైనా మోడీ ఇలాంటి పక్షపాత ధోరణిని చూపొద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుందని ఆశలన్నీ అడియాసల య్యాయన్నారు. ఏ ఒక్క శాఖకు కనీస స్థాయిలో నిధులు కేటాయింపు జరగలేదని మండిపడ్డారు.

# ప్రపంచంలోనే 43వ అతిపెద్ద క్లబ్ గాలయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు



**ఆమనగల్లు,విశాలభారతి :** కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సామాజిక సేవలు,ఉచిత కంటి వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, సామాజిక సేవ కార్యక్రమంలో ముందున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు ప్రపంచంలోనే 43వ అతిపెద్ద క్లబ్ గా గుర్తింపు రావడం అభినందనీయమని భారతదేశంలో 31వ అతి పెద్దక్లబ్ గా మరియు తెలంగాణలో అతి పెద్ద క్లబ్ గా గుర్తింపు పొందడం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కు ఎంతో గర్వకారణమని ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్, మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్ రెడ్డి, ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ నెల ఫిబ్రవరి 15న నాగర్ కర్నూల్ జిల్లా గగల్పల్లి తేజ కన్వెన్షన్ హాల్లో సాయంత్రం 3 :00 గంటలకు లయన్స్ క్లబ్ రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించ నున్నట్లు రీజియన్ చైర్మన్ డాక్టర్ తెప్ప శ్రీను తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రీజియన్ కాన్ఫరెన్స్ కరపత్రాన్ని రీజియన్ చైర్మన్ డాక్టర్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపత్ జనార్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి తో కలిసి జి. చెన్నకిషన్ రెడ్డి, ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్లబ్ పరిధిలో 11 క్లబ్ లు పనిచేస్తున్నాయని ఈ రీజియన్ కాన్ఫరెన్స్ కు ఆయా క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు తప్పక హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్య సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద క్లబ్ గా గుర్తింపు రావడం అభినందనీయమని కొనియాడారు.అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ చేస్తున్న శాశ్వత ప్రాజెక్ట్ లు అయిన యం రాం రెడ్డి నేత్రచికిత్సాలయం కడ్తాల్ నేత్ర చికిత్సాలయం మరియు లయన్స్ డయగ్నోస్టిక్ సెంటర్ ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సేవలకు గుర్తింపు లభించినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డా.వి.దామోదర్ రెడ్డి,డా.కృష్ణ,డా. మురళీధర్ పోల,డా.రమ్య సౌజన్య,డా. హరిష్ రెడ్డి,డా.మహేంద్ర కుమార్ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు పశువుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్ కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ లు అంజయ్య, ఎం. చంద్రశేఖర్, కసిరెడ్డి రాంరెడ్డి, జూలూరు రమేష్, బావండ్ల వెంకటేశ్ వెంకటస్వామి లయన కండె ఓంకారం, జె.నరెందర్ రెడ్డి లయన్ పి. వెంకట్ రెడ్డిలయన్ సంపత్ కుమార్ లయన్ దోమ మోహన్ రెడ్డి లయన్ జూలూరి లింగయ్య లయన్ పి.నర్సింహ్మా రెడ్డి, లయన్ సురెందర్ రెడ్డక్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన భోజనం విద్యార్థులకు అందించాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష

**కోదాడ, విశాలభారతి:** మునగాల మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన సమయంలో మునగాల మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని హాస్టల్ సిబ్బందిలకు సూచించారు. ఆస్తులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలియపరిచారు. విద్యార్థులకు అందించే బోజనంలో ఆరోగ్యకరమైన నాణ్యమైన కూరగాయలు, సరుకులు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వి ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.




# బండారు మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం

- డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్

**శాలిగౌరారం, విశాలభారతి:** ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య సంతాప సభను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పలంచ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ అధ్యక్షత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి వహించారు. బండారు మల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, మౌనం పాటించి తమ సంతాపాన్ని వ్యక్తం చేసి సభను ప్రారంభించారు. మండల అధ్యక్షులు సమరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం బండారు మల్లయ్య కృషి చేశారని రెండుసార్లు సర్పంచిగా ఉప్పలంచ గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారన్నారు. మల్లయ్య కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య ను హత్య చేసిన నిందితులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామన్నారు.ఈ సంతాప సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, పిఏ సి ఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుని వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమరయ్య, ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్ ఉప్పలంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, మాజీ సర్పంచ్ ఇంతియాజ్ ,జైపాల్ రెడ్డి, ధనంజయ తదితరులు ఉన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం, 02.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

**బీసీ సంఘం జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న**

**నూతనకల్, విశాలభారతి:**

బీసీ సంఘం జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు నూతనకల్ మండల బీసీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మన బీసీల ఐక్యతను చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు , ఆనంతుల శ్రీను,వేల్పుల ఉదయ్ ,వేల్పుల రఘు,యమగాని వెంకన్న, రాచకొండ ఎల్లయ్య, చలిగంటి శ్రీశైలం, పొడేటి ప్రదీప్, సీత నరేష్, గుండెబోయిన మధు, చలిగంటి మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి**

**నూతనకల్, విశాలభారతి:**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుకూసు సైదులు, గజవెల్లిశ్రీనివాస్ రెడ్డి, బత్తుల జనార్ధన్, పోలేపాక శ్రీను, పులుసు లింగయ్య, జటంగి సురేష్, బాలగాని సోమయ్య, మున్న మహేష్, జటంగి మహేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన దళ సభ్యులకు పోలీసు యంత్రాంగం కృషి

- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం, విశాలభారతి:**




లొంగిపోయిన దళ సభ్యులకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గత కొంతకాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజల్లో ఆదరణ నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృదిని అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి మడివి ఉంగ నగేష్ మడకం సుక్కి రోషిణి లు మావోయిస్టు పార్టీని వీడి శనివారం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని పేర్కొన్నారు. సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. మడివి ఉంగ నగేష్, మడకం సుక్కి రోషిణిలు లొంగిపోయినట్లు తెలిపారు. మడివి ఉంగ నగేష్ ఏరియా కమిటీలో పని చేస్తున్నట్లు చెప్పారు. అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఆయన పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇతనిపై రూ.4 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. మడకం సుక్కి రోషిణి ఏఓబీ కట్ ఆఫ్ ఏరియా కమిటీలో పని చేస్తుందన్నారు. ఈమె మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగిందని వివరించారు.



## మణుగూరులో రెండు వేర్వేరు ప్రమాదాలు

**మణుగూరు, విశాలభారతి:**

పట్టణ పరిధిలో శనివారం ఉదయం జరిగిన రెండు వేరువేరు ప్రమాదాల్లో ఇరువురి గాయాలయ్యాయి. సంఘటనలకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సమితి సింగారం పంచాయతీ పరిధిలోని రామాలయం ఆలయం వద్ద బైకు ఆటో ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వస్తున్న పూనం ప్రణీత్ పూనం పవన్ లకు తీవ్ర గాయాలయ్యాయి. ఢీ కొట్టిన ఆటో సంఘటన స్థలం నుంచి పరారు కాగా క్షతగాత్రులను మణుగూరు ఏరియా వంద పడకల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వీరిద్దరిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రణీత్, పవన్ లు ఇద్దరు అన్నదమ్ములు. ఇదిలా ఉండగా పట్టణంలోనే సీఎస్పీ కాటా ప్రాంతంలో న్యాయవాది చిర్రా రవికుమార్ కారును ఓ లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోయినా కారు స్వల్పంగా ధ్వంసమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రెస్ క్లబ్ టోర్నీ కరపత్రాలను ఆవిష్కరించిన మండల అధికారులు

**పినపాక, విశాలభారతి:**

ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న పినపాక జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ త్వరలో ప్రారంభం కానుంది. ప్రతి ఏటా అధికారులను ఒక్కటి చేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా ఉల్లాసంగా ప్రతి ఒక్క అధికారి వారి అమూల్యమైన సమయాన్ని కేటాయించి వినోదంలో పూర్తిక నిమగ్నం అయ్యే క్రీడలు ఏమైన ఉన్నాయి అంటే అవి పినపాక ప్రెస్ క్లబ్ అండ్ పోలీస్ ఆద్వర్యంలో గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు అనడంలో సందేహం లేదు. ఈ ఏడాది 202425 గానూ సంబంధించిన కరపత్రాలను మణుగూరు మండల డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్, ఎస్సై మెడ ప్రసాద్, ఎస్సై రంజిత్, తహసిల్దార్ రాఘవరెడ్డి చేతుల మీదుగా క్రికెట్ టోర్నికి సంబంధిత కరపత్రాలను ఆవిష్కదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యోగరీత్యా బిజీగా ఉండే మండలాధికారు లకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని పినపాక ప్రెస్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఈ సంవత్సరం సీల్డ్స్ తో పాటు ఆకర్షనీయమైన బహుమతులను అందించడం పోటీతత్వాన్ని పెంచుతుంది అని అన్నారు.



## 6గురు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ గా ప్రమోషన్

- **ప్రమోషన్ ఆర్డర్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్**

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నందు పనిచేస్తున్న ఆరుగురు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ లభించింది. ఈ సందర్భంగా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ నుండి ప్రమోషన్ ఆర్డర్ పత్రాలను శనివారం అందుకున్నారు. ప్రమోషన్ పొందిన ఏఎస్ఐ లను ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తన కార్యాలయం నందు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, క్రమశిక్షణతో ఉంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. అనుభవాన్ని కొత్త వచ్చిన సిబ్బందికి నేర్పాలని కోరారు.ప్రమోషన్ పొందిన వారిలో పి.శ్రీనివాసులు మెళ్ళచెరువు పీఎస్, పి. మల్లయ్య మద్దిరాల పిఎస్, జే.శ్రీనివాస్ కోదాడ రూరల్ పియస్, ఖయ్యూమ్ కోదాడ ట్రాఫిక్ పీఎస్ , నరేందర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ సూర్యాపేట, సిహెచ్. వెంకన్న సీసీఎస్ సూర్యాపేట ఉన్నారు. ఈ కార్యక్రమం నందు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌడ్, సెక్షన్ సూపర్టెండెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**కోదాడ, విశాలభారతి:**

మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎంహెచ్వో కోట చలం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్పిటలోని సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయం పాలన పాటించాలని, రిజిష్టర్, రికార్డ్స్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ సర్వీస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఉన్నత అధికారులకు క్షేత్రస్థాయిలో అందించాలని పెండింగ్ లేకుండా చూసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మాత శిశు సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. ఎన్సీడీ నిర్వహణ మందుల పంపిణీ కార్యక్రమం హెచ్ఎంఐఎస్ పోర్టల్ ల్లో పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇతర ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్లోడ్ చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఆరోగ్య సిబ్బందిని హెచ్చరించారు. గర్భిణీ స్త్రీలను సాధారణ కాన్పుల కోసం ప్రోత్సహించాలని అందుబాటులో ఉండి సాధారణ కాన్పులు అయేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మునగాల మెడికల్ ఆఫీసర్ రవీందర్, రేపాల మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ జయ మనోహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో డెలివరీ

**బాల్కొండ,విశాలభారతి**



బాల్కొండ మండలం జలాలుపూర్ గ్రామానికి చెందిన అంకమ్మ(28) పురిటి నొప్పులు రావడంతో శనివారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులు 108 అంబులెన్సుకి కాల్ చేసారు. బాల్కొండ అంబులెన్సు సిబ్బంది సకాలంలో చేరుకొని అంబులెన్సులో సిబ్బంది డెలివరీ చేశారు.అంకమ్మ అడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు.108 సిబ్బంది జగదీష్,నవీన్ కు అంకమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డీజే ఆపరేటర్ గొంతు కోసిన బావుపేట యువకుడు

**విశాలభారతి,ఎల్కతుర్తి**



ఎల్కతుర్తి మండలం రావు పేట గ్రామంలో డీజే వద్ద మద్యం సేవించి ఉన్న పున్నం అనిరుద్ (సిద్దు) అనే యువకుడు డిజె సౌండ్ పెంచాలంటూ అదే గ్రామానికి చెందిన డీజే ఆపరేటర్ ఈ రెల్లి మధుకర్ గొంతు కోసి పరారీలో ఉన్నాడు. పాత కక్షలే కారణం అంటున్న బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు వివరాలు తెలియాల్సింది



మండలంలోని ముల్కనూర్ లో ప్రస్తుతం జనాభా ప్రకారంగా ఎంపీటీసీ స్థానాలను 2 నుండి 3 స్థానాలకు పెంచాలని ఎంపీడీఓ వీరేశంకు వినతిపత్రం సమర్పించిన మండల నాయకులు మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, మైనారిటీ నాయకులు నవాబ్ పాషా, దార్న శ్రీనివాస్, ఎదులాపురం తిరుపతి.

- విశాల భారతి భీమదేవరపల్లి



## సమస్యల ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకురావాలి

- **భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్**

**బాల్కొండ,విశాలభారతి**

ఇటివలే భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న గోపు గంగాధర్ మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. శానిటేషన్,రెవిన్యూ కలెక్షన్స్,వార్డులోని సమస్యలపై ఆరాతీశారు.ఏవైనా సమస్యలు ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది,బిల్ కలెక్టర్స్,ఎఈ తదితరులు పాల్గొన్నారు.




## బాలల హక్కులను పరిరక్షించాలి

- **జిల్లా వైద్యాధికారి మురళీధర్**

**తొర్రూరు, విశాలభారతి:**

బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 'బాలల భద్రత సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి డిఎంహెచ్ఓ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. బాల్యం బలంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్,మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
02.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ను కలిసిన అరే రవీందర్



బాల్కొండ,విశాలభారతి

ఇటివలే జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పల్లె గంగారెడ్డిని భీమ్‌గల్ మండలం మెండొరా మాజీ ఎంపిటిసి,బీజేపీ నాయకుడు అరే రవీందర్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా మార్కండేయ జయంతి

ఆర్మూర్,విశాలభారతి.

మార్కండేయ జయంతి ని పద్మశాలి సంఘం అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నియోజక వర్గ ఇంచర్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, కౌన్సిలర్ గంగ మోహన్ చక్రు, నాయకులు శ్రావణ్,సుకేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్త మార్కండేయ జయంతి వేడుకలు

విశాలభారతి,ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఎల్కతుర్తి మండల పద్మశాలి కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోలి వివేకానంద స్వామి, వల్లాల వేణుగోపాల్, దాసరి రత్నాకర్, అల్లి శ్రీహరి, ఆడపు వీరస్వామి, ఆడపు బిక్షపతి, గోలి కనకయ్య, అల్లి చంద్రశేఖర్, వల్లాల బాలరాజు, దేవరాజు, దుస్సా సుధాకర్, పోగుల శివ, దాసరి రవీందర్ అల్లి రాజు, సూరారం గ్రామస్తులు వేముల సమ్మయ్య, వేముల శివకుమార్, చింతలపల్లి గ్రామస్తులు సుంకనపల్లి వీరలింగం, రవీందర్, మొగిలి, ప్రభాకర్, కుమారస్వామి, దుస్స విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారింది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



బాల్కొండ,విశాలభారతి:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారిందని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో అన్యాయం జరిగిందని ఇది చాలా దురదృష్టకరమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి కేంద్రాన్ని కోరుతున్నా..నవోదయా, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం,ట్రిపుల్ ఐటి లాంటి విద్యాలయాల ప్రకటన గానీ తెలంగాణకు ఉపయోగపడే మరే అంశంగానీ బడ్జెట్ లో ప్రవేశపెట్టలేదని అన్నారు.ఇచ్చేవాళ్ళు బీజేపీ నుంచి 8 మంది ఎంపీ లు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని ఆరోపించారు.రాష్ట్రానికి నిధులు కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ వాళ్ళు 8 ఎంపిలు ఉన్న సాధించింది కూడా శూన్యమని చెప్పారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీలుంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని,ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



బాల్కొండ,విశాలభారతి

పద్మశాలిలా కుల దైవం మార్కండేయ మహాముని జయంతి వేడుకలను భీమ్‌గల్ పట్టణంలోని పద్మశాలి సంఘం తర్ప2 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మురళి,గంగాధర్,గోవింద్,పుండరీకం,భాస్కర్, గణపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



మహబూబాబాద్, విశాలభారతి:

పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్‌లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బాణోత్ దేవేందర్, సహాయ కార్యదర్శి వినోద్, కోశాధికారి ఎ నూతన్, సభ్యులు హనుమంతు సాగర్, రాంబాబు, సౌజన్య, సందీప్, కో ఆప్షన్ అదేవిధంగా ఈ కౌన్సిల్ లో జిల్లా విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, పలు విధాల తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు నవీన్ దేవేందర్ లు తెలిపారు.

## ఘనంగా శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు

మణుగూరు, విశాలభారతి:

మణుగూరు పద్మశాలి భవనం నందు శనివారం నాడు శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను మణుగూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ శ్రీ మార్కండేయ వంశంలో జన్మించడం మన పద్మశాలీల అదృష్టమని ఇలాంటి వంశంలో పుట్టినందుకు మనం ఎంతో గర్వంగా అదృష్టంగా భావించాలని అన్నారు. పద్మశాలీల ఐక్యత, వంశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వరపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు ,ఉపాధ్యక్షులు అందే వెంకటేశ్వర్లు,కొరివి బసవయ్య, వెనకాల వెంకన్న, జాగరపు కనకయ్య, సిరిపురం కోటేశ్వరరావు, తాడి సత్యనారాయణ ,కొరివి రంగయ్య, తదితరులు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి

ఆర్మూర్, విశాలభారతి:



కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి .నరేందర్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆదేశానుసారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘోత్తం రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరి పదవి కాలం మార్చి 29న ముగుస్తుంది. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూలు ను అనుసరించి ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది, అదే రోజు నుండి నామినేషన్ల స్వీకరణ మొదలవుతుంది. ఫిబ్రవరి 11 నామినేషన్ల పరిశీలన, 13 ఉపసంహారణ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఫలితాలను వెల్లడిస్తారు.



## సబ్బండ వర్గాలకు పొన్నం యువసేన చేయూత

- పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి,విశాలభారతి:

ఎల్కతుర్తి, మండల కేంద్రంలో ఇటీవలే మరణించినటువంటి మహమ్మద్ పాషా వారి కుమారుడైన మహమ్మద్ ఖాసిం వడ్ల కొండ ఐలయ్య వారి కుమారుడు రమేష్ ను వారి చిత్రపటానికి, పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన పొన్నం యువసేన, వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతం అనే భేదలు లేకుండా మండలంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సహాయం చేయడమే లక్ష్యంగా పొన్నం యువసేన ముందుంటుందని, అన్నారు అనంతరం ఇటీవలే బదిలీపై ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ ప్రవీణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మండల గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెల్లి నవీన్ కుమార్ భువనగిరి స్వామి చల్లూరి వేణు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చెలుముల, వినోద్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు

## శ్రీవాసవి మాత ఆలయంలో ఘనంగా లక్షపుష్పార్చన

సూర్యాపేట,విశాలభారతి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఆరవ రోజు శనివారం శ్రీ వాసవి మాతకు వివిధ పుష్పాలతో ఘనంగా లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వాసవి మాత పారాయణాన్ని సామూహికంగా నిర్వహించారు. శ్రీ వాసవి మాతకు దేవాలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆలయం ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాల ధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్యలు మాట్లాడుతూ మూడు పేదవాడు లేని విధంగా సూర్యాపేటలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ మహోత్సవాలకు పెద్ద ఎత్తున సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాలుకు దాతలు సహకరించాలన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కోశాధికారి పోలా రాధాకృష్ణ, కక్కిరేణి శ్రీనివాస్, గుండా శ్రీధర్, బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్ ,వెంపటి శబరి, యామ సంతోష్ ,గుమ్మడవెల్లి శ్యాం, పైడిమరి కేశవులు, బోనగిరి విజయకుమార్, ఉప్పల గోపాలకృష్ణ, వంగవీటి రమేష్, మంచాల శ్రీనివాస్, వాసా కృష్ణ,మిట్టపల్లి రమేష్, తోట రమేష్, చిలుకల స్వాతి, శ్రీనివాస్, గుండా సుధా మాధురి, గుండా ప్రేమలత, కలకోట అనిత, తెడ్ల పల్లవి, మంచాల సరిత, ఈగ విజయలక్ష్మి,దేవరశెట్టి కవిత ,మిట్టపల్లి శ్రీదేవి, దేవరశెట్టి ఉమారాణి, బచ్చు దీపిక, తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కొత్తగూడెం బిజెపి జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్



మణుగూరు, విశాలభారతి:

భారతదేశ ప్రథమ పౌరురాలైన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి అయిన ఒక ఆదివాసి మహిళను వారి అనుచిత వ్యాఖ్యలతో మనోవేదనకు గురి చేసినందుకు గాను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిని అవమాన పరిచినందుకు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి భారత దేశ పౌరసత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఈ విషయాన్ని అత్యంత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించి తగు విచారణ జరిపించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రానున్న కాలంలో ఇలాంటి సాహసం ఎవరు చేయకుండా ఉండేలా శిక్షలు విధించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు.

## పెయింటర్స్ వర్కర్స్ కు టూ వీలర్ సౌకర్యం కల్పించాలి

- నెమ్మాది వేంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

సూర్యాపేట, విశాలభారతి:



ఎంతో ఎత్తైన భవనాలకు రంగులు దిద్దే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సీఐటీయూ అనుభంద పెయింటర్ కార్మికుల నూతన కమిటి సభ్యుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న పెయింటర్స్ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు వేలాది మంది కార్మికులు రోజువారీగా రంగులు దిద్దే పనికి అన్నీ ప్రాంతాలకు వెళుతున్నారనీ పెరిగిన ధరలు వల్ల రోజువారీ కూలీ వారీ కుటుంబానికి ఏ మాత్రం కూడా సరిపోవడం లేదనీ అన్నారు. వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు చెందవలసిన ఎక్స్ గ్రేషియా సవంత్సరాలు దాటిన బాధిత కుటుంబాలకు అందడం లేదన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెయింటర్ కార్మికులకు అందజేయాలని కోరారు. ఇంటిస్థలాలు, ఇందిరమ్మ, ఇళ్లు, ప్రభుత్వ రుణ సౌకర్యం కల్పించాలని నెమ్మాది కోరారు. అనంతరం నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కనుకు మార్క్, ప్రధాన కార్యదర్శిగా మొండి కత్తి లింగయ్య, ఉపాధ్యక్షులు గా శివ రాత్రి వెంకన్న, కోశాది కార్యదర్శిగా శివ కృష్ణ, గండమల్ల శ్రీనివాస్, దానల్ వీరాస్వామి, లల్లి,సుధాకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# సినిమా

ఆదివారం, 02.02.2025
హైదరాబాద్



cinema updates



## ఓవర్సీస్‌లో జననాయగన్ రిలీజ్..

కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ తమిళనాడులో ఓ వైపు వచ్చే అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని తన పొలిటికల్ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకెళ్తూనే.. మరోవైపు అభిమానుల కోసం సినిమాను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. విజయ్ ప్రస్తుతం దళపతి 69 సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే.జన నాయగన్ (ప్రజల నాయకుడు) టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు కార్తీ (ఖాకీ) ఫేం హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ రైట్స్‌కు రికార్డు స్థాయిలో ధర వచ్చిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. తాజా కథనాల ప్రకారం జననాయగన్ ఓవర్సీస్ రైట్స్‌కు ఏకంగా రూ.75 కోట్లు పలికినట్టు ఇన్‌సైడ్ టాక్. విజయ్‌కు ఖండాంతరాల్లో ఎలాంటి క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తోంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



## సెట్స్ మీదకి ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ )తో తారక్ సినిమా చేయబోతున్నాడు. #NTRNeel గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.



## దాక్షాయణి పాత్రకు లిమిటెడ్ స్క్రీన్ టైం..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన ఫ్రాంచైజీ పుష్ప. సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన పుష్ప ది రైజ్, పుష్ప ది రూల్‌లో అనసూయ భరద్వాజ్ పోషించిన దాక్షాయణి పాత్రకు ఏ రేంజ్‌లో రెస్పాన్స్ వచ్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.ప్రేక్షకులు పుష్ప ది రైజ్ విడుదలైనప్పుడు నా పాత్రను మరింత ఎక్కువ సేపు ఉంటే చూడాలని ఉందన్నారు. కానీ ఇప్పుడు మాత్రం పుష్ప 2 కంటే పుష్ప 1లో నా పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఉందంటున్నారు. నా పాత్రకు పరిమిత సమయం పెట్టారని ప్రేక్షకులు నిరాశ చెందితే.. నేను సంతోషించే విషయం. అదొక ప్రశంసలా భావిస్తానంది అనసూయఅంతేకాదు సినిమా అనేది దర్శకుడి కల. సుకుమార్ దాక్షాయణి పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు.. ఆ రోల్ రంగస్థలంలో రంగమత్త పాత్రలా ఉండదని క్లారిటీ ఇచ్చారు. మంగళం శ్రీనుకు సంబంధించి భార్య పాత్ర కీలకంగా ఉంటుంది. సుకుమార్ ఆ పాత్ర చేసేందుకు ఎవరో ఒక పాపులర్ యాక్టర్ కావాలనుకున్నారు. అయితే ఆ పాత్రలో గొప్పగా ఏమీ ఉండదని కూడా సుకుమార్ సార్ స్పష్టం చేశారంటూ చెప్పుకొచ్చింది.





## కార్తీతో అమ్మడు హ్యాట్రిక్ !

కోలీవుడ్ స్టార్ కార్తీ ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. వరుసగా సినిమాలు చేస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నాడు. ప్రస్తుతం ఏక కాలంలో రెండు సినిమా షూటింగ్ ల్లో పాల్గొంటున్నాడు. `వా వత్తాయార్` తో పాటు `సర్దార్ 2` షూటింగ్ లో నూ పాల్గొంటున్నాడు. అటు లోకేష్ కనగరాజ్ `కూలీ` నుంచి రిలీజ్ అవ్వగానే `ఖైదీ-2` చిత్రాన్ని కూడా పట్టాలెక్కించాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇదే ఏడాది `ఖైదీ 2` మొదలవుతుందని లోకేష్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. నటీనటుల విషయంలో మాత్రం పాత పాత్రలతో పాటు కొన్ని కొత్త పాత్రలు సినిమాలో యాడ్ అవుతున్నాయి. అయితే హీరోయిన్ గా రజీషా విజయన్ ని తీసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలకు భిన్నంగా `ఖైదీ-2` లో హీరోయిన్ పాత్ర ఉంటుంది. ఈ నేపథ్యంలోనే రజీషా పేరు పరిశీలనకు వచ్చింది. కార్తీతో అమ్మడికి గతంలో నటించిన అనుభవం ఉంది. కార్తీ హీరోగా నటించిన `సర్దార్` లో నటించింది. తాజాగా సెట్స్ లో ఉన్న `సర్దార్ 2`లో కూడా నటిస్తోంది. దీంతో లోకేష్ కూడా `ఖైదీ 2` కోసం అదే భామను రిపీట్ చేస్తున్నాడు. ఈ సినిమా గనుక హిట్ అయితే రజీషా ఖాతాలో కార్తీతో హ్యాట్రిక్ నమోదైనట్లే. గత రెండు విజయాల నేపథ్యంలో ఆ ఛాన్స్ రజీషాకి ఉంది. లక్కీగా లోకేష్ కూడా ఆమెని తెరపైకి తేవడం కూడా అమ్మడికి కలిసొస్తుంది. ప్రస్తుతం రజీషా విజయన్ `బైసన్` అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. ఇందులో ధ్రువ్ విక్రమ్ హీరోగా నటిస్తున్నాడు. ఇందులో మెయిన్ లీడ్ మాత్రం అనుపమ పరమేశ్వరన్ పోషిస్తుంది. సెకెండ్ లీడ్ లో రజీషా ఎంపికైనట్లు తెలుస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.